చిన్నకథ

శ్రీరికయిన్నప్పుడల్లా—అనలు అంటూ తీరికనేది తన జన్మకి ఉంటే—తన జీవితపు భావిని, భూతకాలాన్ని గురించి ఆలోచిస్తూంటుంది అనూరాధ. ఈ మధ్యన ఆ ఆలోచనలు కూడా కట్టి పెట్టేసింది. అలాగ ఆలోచించినదే ఆలోచిస్తూంటే ఏమీ లేకపోగా ఉన్నదానికంటె బాధ ఎక్కువ అయింది. తలుచుకుని తలుచుకుని కుమిలిపోవటంవల్ల...అలాగని ఆలోచనలు పూర్తిగా కట్టిపెట్టటం కూడా తనవల్ల కావటం లేదు. కావాలని మరిచిపోవటానికి ప్రయత్నకొద్దీ అదే ఆలోచన పదే పదే రావటం తీడలు పెట్టింది. ఎంత తప్పించుకుని [illegible] వరకు పనులతోనే కాలాన్ని [illegible] పథంలోకి గడచిన [illegible] నిలబడ్డుతున్న [illegible] విటని జ్ఞాప [illegible] ఆ ఎక్కువ [illegible] మకుని తనలో [illegible] ప్రాణానికి తెరి [illegible] ని సాగటం లేదు. [illegible] బాధంతా ఎవరో [illegible] వచ్చేటంతటి తేలికగా [illegible] న అంతవరకూ మొయ్య [illegible] కాస్త దింపివేసినట్టవు [illegible] డప్పుడు అలాగ మననం [illegible] అవసరమేమోనని, అలా [illegible] న్నట్టయితే తను ఇంత [illegible] ధరిస్తూ బ్రతికి ఉండటం [illegible] ని అనిపిస్తుంది.

[illegible] తన దురదృష్టం కాకపోతే [illegible] ధిగా పెద్దయ్యేవరకూ ఆదు [illegible] ఆ స్వైశ్వర్యాలతోనూ [illegible] మొగుడు దాన్ని పువ్వుల్లో [illegible] సుఖంగా [illegible]...ఈనాటి దాని స్థితి [illegible] పెట్టుకోవ్వడుకు వీలుకాదని అం [illegible] తగుమాత్రపు రాబడే అయి [illegible] టూరు పోనే సుఖంగా కాలక్షేపం చేసు [illegible] నేంద్ర. తనకు మాత్రం ఈ [illegible] కుంటె [illegible]లు, మనోవ్యథ, సమస్యలు, [illegible] యా [illegible] పించటమంటే భవిష్యత్తు... [illegible] వ్యక్తులు కూడబలుక్కుని తన [illegible] పరిచేయడ్డారు. తన [illegible] పుకోసి లిగించి పెట్టారు. ఏ [illegible] యినా తనకు అది ప్రాణాంతకంగా [illegible] వస్తుంది. ఆహా రాత్రులన్నీ వచ్చించి [illegible] నే ఆలోచించినాగాని ఒక నిముక్తి [illegible] ంటూ ఏమీ కనిపించటం లేదు సరి [illegible] ఎక్కువగా తను అందులో చిక్కుకు [illegible] ట్టనట్టుగా తెలుస్తోంది. అయితే,

రావూస్ జిల్లెడుకుమ్ [illegible] వెనుక [illegible] రాలం గుంటూరు [illegible] రోగములకుహామియా [illegible] కేంద్రాలు కుప్పాయుంది. [illegible] రు. యస్. యస్. రావు.

ఇవన్నీ ఏదిధిలో వాళ్ళెవరూ గమనించరు. ఒకవేళ గమనిస్తుంటినా గాని పట్టించుకోరు. వాళ్ళు అభిప్రాయపడ్డ ప్రకారం తనది చాలా సుఖమైన జీవితం. కొడ్డున మాటేక్యం పెట్టుకొని పుట్టిన కొద్దిమంది అదృష్టవంతుల్లో తను ఒకతె... తన మాతృపు అదృష్టం గనక వ్యక్తికి పట్టినట్టయితే జీవితంలో అంతకంటె కోరదగ్గది ఏమీ లేదు...అలాగ అనుకోవటంలో వాళ్ళ తప్పు ఏమీ లేదు. దూరపుకొండలు నునుపు. తనకు అడుగడుగున ప్రత్యక్షమయ్యే సమస్యలు, వ్యథలు వాళ్ళకు ఎందుకు కనిపిస్తాయి? ఒకవేళ కనిపించినా గాని వాళ్ళు సానుభూతితో ఎందుకు చూస్తారు? ఎంతసేపూ వారు ఆస్యలకు తనకు లేనివి ఏమేమి ఉన్నాయో ఎంచటంతోటే తృప్తి పడతారు. ఆ ఎన్నిక ప్రకారం వారు తమకంటె ఏ ఒక్క విషయంలో ఎక్కువగా ఉన్నా గాని వెంటనే తమకంటె వారే ఎక్కువ సుఖపడుతున్నట్టు లెక్క తేల్చి అలాగ ప్రచారంచేసి తీరుతారు. అది లోకపు తీరు.

అనలు అందరూ అలాగ అనుకోవటానికి కారణం తన పెళ్ళినాటికి తన భర్త అవధాని బాగా అర్జనపరుడు కావటమే...అంత ఎక్కువగా అర్జి

రచన

శ్రీ మధిర భానుమూర్తి

స్తున్న వ్యక్తి భర్తగా దొరికినందుకు తన అదృష్టాన్ని పొగిడారు కొందరు...తనకుగల అక్కసును వెళ్ళబుచ్చుకున్నారు కొందరు. తనను చూసి అసూయపడుతూ...మొదటి రోజుల్లో మిగిలిన వాళ్ళని గురించి కొంత బాధపడినా గాని, ఆ విషయంలో తను కూడా గర్వపడేది. నిజంగా తను చేసుకున్న పూర్వ పుణ్యంవల్లనే తిండికి, గుడ్డకు లోటులేని వ్యక్తి భర్తగా దొరికాడని తనుకూడా అనుకుంటుంది. తన తండ్రి కూడా పదిమందీ వద్దంటున్నప్పటికీ పట్టుపట్టి ఈ సంబంధమే నిశ్చయం చెయ్యటానికి కారణం అదే!

ఆ మాటకు వస్తే అటువంటి సంబంధం దొరకటం ఆ రోజుల్లో ఎంతో అదృష్టమే! అందులోనూ తన విషయంలో మరీను...అందుకనేగా తన తండ్రి దీని విషయంలో అంత పట్టు పట్టాడు. ఒకవేళ తను, తల్లీ కలిసి వ్యతిరేకించినా (అనలు అప్పుడు ఇద్దరిలో ఏ ఒక్కరూ వ్యతిరేకించలేదు) కూడా తండ్రి తమ అభిప్రాయాన్ని లెక్క చెయ్యకుండా ఈ పెళ్ళి చేసి ఉండును. అలాగ ఉంది అప్పటి పరిస్థితి.

తమ దురదృష్టమో, తల్లిదండ్రుల దురదృష్టమో గాని వరునగా నలుగురు ఆడపిల్లలు పుట్టారు...తన తండ్రి దీని గురించి చాలా బాధపడేవాడు. కాని ఏం చెయ్యగలడు? బాధపడినందువల్ల కలిసివచ్చేది ఏముంది? రోజులు సాగేగా గడిచినంతకాలం కాలక్షేపం చెయ్యటానికి మాత్రమే నరిపోయేటంత మాత్రపు రాబడితో ఉన్న వ్యక్తికి నలుగురు ఆడపిల్లలు—అందులోనూ ఒకరి వెనుక ఒకరు వరునగా కలిగినా రంటే తగని బరువు కాక ఏమిటి?

పిల్లలను పెంచటమయితే పెంచగలిగాడుగాని పెళ్ళి తతంగానికి వాళ్ళు ఎదిగేసరికి అంతగా తగుమాత్రపు సంబంధాలనయినా తేలికపోయాడు. నాన్న... చిట్టచివరకు బ్రహ్మ వ్రయత్నం చేసి, ఉన్నకొద్దిపాటి స్థిరాస్తిని అమ్మివేసి, వచ్చినదానితో అక్కయ్య పెళ్ళి అయిందనిపించాడు—దాని కి పదేనిమిది ఏళ్ళు వచ్చాక....దానికి తనకు ఒక్క ఏడాదికంటె వ్యత్యాసంలేని కారణంగా దాని పెళ్ళి అయిన మరుక్షణంనుంచే తన పెళ్ళి విషయం నాన్న కొక పెద్ద సమస్య అయిపోయింది. ఇక చేతిలో దాగి కానీ కూడా లేదు. తనకు మూడవ రోజే వయస్సు వచ్చేసింది. డబ్బు లేనిదే పెళ్ళి అయ్యే ఎత్తు ఏమీ కనిపించటం లేదు. "అప్పో సొప్పో చేసి పెళ్ళి చెయ్యకపోతే ఎలాగ?...మనకోసం కాకపోతే లోకం కోసం మనేనా పిల్లకు పెళ్ళి చెయ్యాలా? అక్కర్లేదా? ఇబ్బందు అంటారా? మనకు ఎప్పుడూ ఉండేవే! ఇది మనకు ఎప్పుడు తప్పుతాయి గనకను...ఎలాగో ఒకలాగ వెంటనే దీనికి పెళ్ళి చెయ్యకపోతే ఎన్నాళ్ళని ఎదిగిన పిల్లను ఇంట్లో కూచోబెట్టుకుంటాం?..." అంది అమ్మ ఒక రోజున.

దానితో నాన్న మండిపడ్డాడు. అసలే చిరాకుగా ఉన్న సమయంలో అమ్మ ఈ మాట అనేసరికి నాన్న కోపానికి పట్టపగ్గాలు లేకపోయాయి. "ఎవరో ఏదో అంటారని ఎవడికో ఒకడికి ఇచ్చి పెళ్ళిచేసి, దాని గొంతుకోసి మన బాధ్యత తీర్చుకోవా అనుకుంటున్నావా?...వస్తే నేను అలాగ చెయ్యను. ఇప్పుడు కాకపోతే—ఇహ రెండేళ్ళు పోయాక—ఎప్పుడు పరిస్థితు అనుకూలిస్తే అప్పుడే చేస్తాను నా పిల్లకు పెళ్ళి...అంతే గాని...అయినా నీకు కూడా ఇలాంటి బుద్ధి పుట్టిందేం? ఇది నీకై నీకు పుట్టిన బుద్ధా? ఎవరేనా చెప్పారా? నా పిల్ల నా ఇంట్లో ఉంటే ఏధిలో వాళ్ళకేం బరువు? వాళ్ళు బాధపడటం మొదలుకో? కన్న తల్లివై ఉండి నువ్వు ఆన దగ్గ మాటలేనా అవ్వి?..." అంటూ హుంకరించాడు అమ్మమీద. మరే సమాధానమూ చెప్పలేక పూరుకుని లోపల లోపల కుమిలి ఏడ్చింది అమ్మ. ఆడది—పాపం! అంతకంటే ఏమి చెయ్యగలదు?

అప్పుడు చిరాకు, కోపం బాగా ఎక్కువగా ఉండటంవల్ల అలాగని అన్నాడు గాని నాన్న మాత్రం బాధ పడకలేదూ?...ఇదివరకటి ఉత్సాహం, సంతోషం...ఇప్పుడు ఆయన ముఖంలో లేవు. ఎప్పుడూ ఏదో దిగులుగా ఉండేవాడు. తగని బరువు నెత్తవలసివచ్చి దాని క్రింద పడి నలిగిపోతున్న వాడిలాగ కనిపించేవాడు. ఎప్పుడూ ఏదో ఆలోచిస్తూండేవాడు. అందుబాటులో ఉండే సంబంధం ఏదేనా వస్తుందేమో నని చాలా ప్రయత్నం చేశాడు. ఎన్ని విధాల ప్రయత్నించినా గాని ఆయనకు అనుకూలంగా ఏదీ జరగలేదు. ఒక పరిస్థితిలో అనలు తనకు, చెల్లెళ్ళకి పెళ్ళి చెయ్యలేమని నాన్నకు బాగా నమ్మకంగా తెలిసివచ్చింది. మనోవ్యథతో నాన్న బాధ ఎడటం తనకు బాగా తెలుసును. అలాంటి పరిస్థితిలో ఉండగా ఎవరో ఈ సంబంధం గురించి చెప్పారు.

అప్పటివరకూ నాన్నకు పిల్లను రెండో పెళ్ళి వాడి కిచ్చి పెళ్ళి చెయ్యడం సుతరామూ ఇష్టం లేదు ఒకళ్ళిద్దరు ఆ సలహా ఇచ్చి. అలాంటి సంబంధాలను గురించిన లోటుపాట్లు ఇవ్వగా వాళ్ళు [illegible] కాలు పెన్నారు. కాని కాలు దాటు [illegible] ఇకపోతే కిచ్చి పెళ్ళిచేసి తన బాధ్యత తీర్చుకోవా [illegible] నే నిశ్చయానికి వచ్చేశాడు. అందుచేతనే ఈ సంబంధం గురించి ఏవేవో వాకబు చేశాడు. [illegible] ఆయన భార్య పోయి అప్పటికే [illegible] వెళ్ళి [illegible] అప్పుడు [illegible] అప్పుడు [illegible]



హైదరాబాద్ వివేకవర్ధనీ కళాశాల విద్యార్థి సంఘానికి ఇటీవల ఆంధ్ర ఉపముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారు ప్రారంభోత్సవం జరిపారు

అరణ్యరోదనం

అయిందట. మొదటి భార్యకు ఇద్దరు మగ పిల్లలు, ఒక ఆడపిల్ల...ఆయన కింకా నలభై ఏళ్ళు నిండలేదు. తనకూ, ఆయనకూ వయస్సులో బాగా వ్యత్యాసం ఉన్నా గాని ఆ స్త్రీ మరణించినవాడు కాదు గదా అని నాన్న ఒప్పుకున్నాడు పిల్లల నివ్వటానికి...పైగా అప్పటి ఆర్థిక అలాగుంది. స్థీడ ర్థందరిలోకీ ఆయనదే పైచెయ్యి ఆ ఊరికి. ఆయనకంటె ఎక్కువగా సంపాదిస్తున్న వకీలు మరొకరున్నట్టు తోచదు. ఈ అంశం చూసిన ఏ తండ్రి తన కూతురును అలాంటి వ్యక్తికి ఇవ్వటానికి సంకోచిస్తాడు?...అలాంటప్పుడు తన తండ్రి తనను ఇచ్చి పెళ్ళి చెయ్యటానికి సిద్ధపడ్డాడంటే ఆ తప్పు నా దే మరి?..... "రెండు చేతులా పుచ్చుకుంటా సంపాదిస్తున్నాడు. తిండికి, గుడ్డకు లోటు ఉండదు. అతనికి అనుకూలంగా ప్రవర్తిస్తే దాని ముద్దు ముప్పట ఇవ్వి తీరుస్తాడు. ఎంత డబ్బు గుమ్మరిస్తే మాత్రం ఇంతటి అర్హనవరుడు దొరుకుతాడు గనకనా?...పైగా ఇప్పుడు అవసరం ఆతనిది గనకను, మంచిచా దవటంవల్లను—కానీ కట్టుం పుచ్చుకోకుండా చేసుకోవాలికి ఒప్పుకోనటమే కాకుండా, ఉభయ ఇచ్చులూ తనే భరిస్తానంటున్నాడు. అన్నీ ఇంత అనుకూలంగా ఉన్నప్పుడు వయస్సు కాస్త ఎక్కువని అనుకుని సంబంధం వదిలిపెట్టటం తెలివితక్కువే!..." అని అమ్మకు వచ్చ చెప్పారు నాన్న. అమ్మ ఏదో అనబోయేసరికి, "మనం అనుకుంటూ గాని—అదృష్టమనేది నిజంగా మనిషికి ఉండాలి గాని, అది లేనప్పుడు ఎంత వయస్సులో ఉండి మిగిలిన బాడుతున్న కుర్రాడిని తెచ్చి కట్టబెట్టినా వాడు కాస్తా దక్కకుండా పోవచ్చు...ఇంతకీ పిల్ల దాని అదృష్టం మంచిది. గనకనే కావలసినంత సంపాదించేవాడు భర్తగా వచ్చాడు—మన వ్రయత్నం అడ్డు చెప్పకు..." అన్నాడు నాన్న.

ఆ మాటలు విని మనస్సులో ఏమనుకుందో గాని అమ్మ నైకి మాత్రం "సరే!...మీ ఇష్టం అదృష్టంమాటకేం లెండి?...దానిఅదృష్టం ఎలాగుంటే అలాగ జరుగుతుంది..." అని కనవడీ కనవడకుండా నిట్టూర్చి లోపలికి వెళ్ళిపోయింది.

"నిన్ను అలాంటి ఆనుమానాలే పెట్టుకో వద్దన్నాను. నాకు మాత్రం తెలియదూ—నా పిల్లకు ఎలాంటి సంబంధం తేవాలో!..." అని అంటూ పెళ్ళి పనులు పురమాయించటానికి వెళ్ళిపోయాడు నాన్న.

పెళ్ళి బాగానే అయింది. తను అవధానితో బయలుదేరి వచ్చేసింది. నాన్నకు కొంత బరువు తగ్గింది. ఇంకా మిగిలిన ఇద్దరికీ పెళ్ళిళ్ళు చెయ్యవలసి ఉన్నా గాని, తనను గురించిన ఆదుర్దా ఏమీ అక్కర్లేదు గదా అని నాన్న ఎంతో సంతోషించాడు.

నాన్న అనుకున్నట్టుగానే తనకు తిండికి గుడ్డకు ఏ విధమైన లోటూ లేదు. ఇంట్లో నౌకర్లూ, వాకర్లూ ఎక్కువమంది లేకపోయినా పుట్టింట పని చేసినంత పని చెయ్యవలసిన అవసరం లేకపోయేది. మొదట్లో కొన్ని రోజులు బాగానే గడిచిపోయాయి

కాని తరువాత తరువాత కొంచెం కొంచెంగా పరిస్థితి మారటం ప్రారంభమయింది. తను ఎంతగా వాళ్ళకు కావలసినవి ఏమిటో కనుక్కుని, అన్నీ అమర్చి, చేతపట్టిన భోజనం వగైరాలన్నీ ఏర్పాటుచేసినా గాని ఏదో ఒక సిర్యాదు చేసేవారు తండ్రితో—తనమీద ఆ నవతి పిల్లలు. పగలంతా పనిచేసి చేసి అలసిపోయి ఇంటికి వచ్చే వేళకు పిల్లు ఉన్నవీ లేనివీ కల్పించి చెప్తే ఆయనకు చాలా చిరాకుపుట్టేది. అసలే కొంచెం కోపిష్టి. దానికి తోడు ఆ సమయం అలాంటిది. దానితో మరీ ఎక్కువ కోపం వచ్చేది. ఆ కోపపు ప్రదేశంలో వాళ్ళ సిర్యాదుల్లోని నిజా నిజాలనయినా తెలుసుకోకుండానే—కనీసం తెలుసుకోవటానికి ప్రయత్నమైనా చెయ్యకుండానే—తనని నానా మాటలూ అనేవాడు. ఆ రోజుల్లో చూస్తే తనకు ఎప్పుడు కొడతారేమోనని భయం కూడా వేసేది. కాని తనేం చెయ్యగలిగేది? అప్పట్నుంచీ తలవంచుకుని ఎంటూ పూరుకునేది. చాటుగా లోపల లోపల ఏడ్చేది. ఒకసారి ఆయనకు కోపం మరీ హద్దుపోయి "నిన్నెందుకు చేసుకున్నా నమనుకున్నావు?—నీ కంటె అందగత్తెలెవరూ దొరకరనా? ..నువ్వేదో అన్ని అర్హతలూ పెట్టుకుని ఇంట్లో కూర్చుని ఇంట్లో పొలకపోస్తావనా? [illegible] కాదు. ఆ తర్వాత లేని పిల్లలను పెంచి [illegible] పెళ్ళిచేసి తన బాధ్యత తీర్చుకోవా [illegible] వాళ్ళను [illegible] పెళ్ళిచేసి [illegible] ప్రయత్నిస్తావని [illegible] అప్పుడు [illegible] అప్పుడు [illegible]

అనుకుని ఏం లాభం?...ఇకనైనా జాగ్రత్తగా మసులుకో..."పెళ్ళి కాక పూర్వపు స్థితి కాస్త జ్ఞానక ముంచుకో!..." అని పొచ్చరించి మరుక్షణం వెళ్ళిపోయాడు.

అసలు అప్పుడు తను చేసిన తప్పేమిటో తనకే సరిగా బోధపడ లేదు. పెద్ద పిల్లాడు ప్రాయమే కొడుక్కున్న కొక్కా, లాగు ఒక గంటలో పూర్తిగా మాపుకుని వచ్చి వెంటనే ఇంకొకటి ఇమ్మంటే, అన్నమానం అలాగ కొత్త బట్టలు మాపుకోకూడదని చెప్పేంది. పిల్లకు ముందు రోజంతా విలోచనాలు వెళ్ళి ఆరోగ్యం సరిగా లేదని, అనాశ ఆయన బజారునించి వండిన అడ్డు దానికి పెట్టక, దాని వాటా వేరే దాని మర్నాడు ఆరోగ్యం బాగుపడ్డాక పెడతానంది. ఆయనయినా గాని ఇద్దరికీ ఆ మాటలే చెప్పి ఉండును. కాని ఆ పిల్లలు మాత్రం అరిగిన దాన్ని పూర్తిగా మార్చివేసి పెద్ద పిల్లాడికి కట్టు కుచేందుకు బట్ట విప్పవనని అన్నదని, ఆడ పిల్లకు అడ్డులు అనలు పెట్టవన్నదని చెప్పారు. వాళ్ళమాట పుచ్చుకుని ఆయన ఆ మాటలన్నీ అన్నారు...అని తనకి గుండెల్లో గుచ్చుకున్నాయి.

అనాడు తను పడ్డ బాధ అంతా ఇంతా కాదు. తను తప్పుచేసి, దానికి మాటలు పడవలసి వచ్చినా, క్షమించబడ్డా అంత బాధ లేకపోను. ఇది అలాగ కాదాయే! తను ఏ విధంగానూ తప్పు చెయ్యలేదు. పైగా వాళ్ళ క్షేమం కోరి చేసిన పనే!...అంతేగాని వాళ్ళమీద పగపట్టి తను చేసిన దేమీ లేదు. అయినా గాని అంతలేసి మాటలు పడవలసి వచ్చింది. తను అంతే పెట్టి పుట్టింది. ఒకరి వలనుకుని ప్రయోజన మేమిటో? తక్కువ నోము నోచి ఎక్కువ ఫలం రమ్మంటే ఎలా వస్తుంది?

ఇక్కడ రోజులు గడుస్తున్నకొద్దీ ప్రబుత్వకు దుర్భరమయిపోతోంది. కడుపునిండా తినేందుకయితే ఉంది, ఒంటినిండా కట్టుకునేందుకైతే ఉంది గాని మనస్సుకు సుఖంలేదు. ఒక్కరోజు కూడా ప్రాణి సుఖపడలేదు. ఉల్లాసంగా ఉండే క్షణాలు ఇక తన శేష జీవితంలో వస్తాయనే ఆశ కూడా లేకుండా పోయింది. తను పూహించుకున్నదానికీ, వాస్తవానికీ ఎక్కడా సంబంధం అనేది కనిపించటం లేదు. వాస్తవం తను ఊహించుకున్న దానికి పూర్తిగా వ్యతిరేకంగా ఉంది. దీనికి కారకు లెవరైనదీ తనయితే స్పష్టంగా చెప్పలేదు గాని ఇలాంటి స్థితిని భరించలేకుండా ఉంది...అందులోనూ ఎంతో మధురానుభూతులతో నిండి సౌఖ్యవంతంగా జీవితం ఉంటుందని ఊహించిన తనకు గట్టి దెబ్బ తగిలినట్టయింది. మానవుడు తన కోరికలను, అభిరుచులనుబట్టి ఊహిస్తాడు. అలాగ ఉంటే బాగుంటుందని అనుకోవటంలో అదే వాస్తవమనే మిథ్యాజగత్తులోనికి వెళ్ళిపోయిన కారణంగా వాస్తవం దానికి విరుద్ధంగా ఉండేటప్పటికి ఏ మాత్రమూ సహించలేకపోతాడు.

చిన్నతనంలో ఎన్నోసార్లు తన వైవాహిక జీవితాన్ని గురించి తియ్యగా ఊహించుకుంది. లోకంలో భార్యాభర్తలను చూడటంవల్ల, కొందరి దగ్గరాలు వినటంవల్ల తన జీవితం వివాహమైన నాటినుండీ మధురానుభూతులతో నిండి ఉంటుందని, ఇంతవరకు తా వెరుగని ఆనందాలను ఎన్నింటినో అనుభవించే అవకాశం వస్తుందని ఊహించుకుంది. తనకు ఒక హోదా, గౌరవ ప్రవత్తులు రావటమే కాకుండా పరిచుండి చేతా పాండే గౌరవం కంటె ఎంతో ఎక్కువైన ఆదరాభిమానాలు భర్తవల్ల పొందగలుగుతుందని అనుకుంది. తన భర్త తనను ఎంతో ఆప్యాయంగా "అనూ" అంటూ ముద్దుగా పిలుస్తాడని ఎన్నో కలలు కనేది ఆ రోజుల్లో.

ఇదంగ ఊహించుకుంటూండగానే ఈ సంబంధం స్థిరపడింది. ఆయన ఆర్థనను గురించి, పేరు ప్రఖ్యాతులను గురించి తన తల్లి తండ్రులు, బంధువులు, ఇరుగు పొరుగువారు అందరూ ఎంతో ఘనంగా చెప్పుకుంటూంటే తనకు ఎంత సిగ్గుగా ఉండేది!...కొంచెం వయస్సు పెరిగినవాడే నని ఎరుగున్నప్పటికీ, బాగా ఆర్జిస్తాడనీ, తనను పువ్వుల్లో పెట్టుకుని పూజిస్తాడనీ నలుగురూ అనుకోవటం విని ఉప్పొంగడమే కొంత ఊరటగా ఉండేది. అదేగా లేకపోతే అసలు తను ఈ సంబంధం [illegible] వని చెప్పుకుంటేనే! అలాటప్పుడు [illegible] ఉండేవే ఈ [illegible] కోరికే [illegible] ఇందులోకి దిగకు దాని, ఉత్తరోత్తరా ఇదొకటి మొదలూ చూడివచ్చాడే అనుకు వ్యాసం—పిన్న పెద్దరాలి [illegible] పెళ్ళి [illegible]

[illegible] ఎంత [illegible] వేరు... [illegible] అయిపోయి పోయింది...ఇప్పుడు ఇదొక [illegible] పేత కథ..." అంటూ నుటికలు రుద్దుకుని చూస్తూ తనకు కూడా వినిపించేలాగు [illegible] క్కావిడతో రహస్యం చెప్పింది మరొకఇల్లాలు. తను చేసిన తప్పుదేమిటో, అకారణంగా ఆవిడకు [illegible] మీద అటువంటి బానం కలగటానికి తను ఆవిడకు చేసిన ఆపకారమేమిటో తనకు ఏమీ తెలియదు కూడా.''

ఇలాగే ఇంకా చాలామంది వచ్చి చాలా రకాలుగా తన నవతి పిల్లవాడిని ఎత్తుకొని వచ్చిన నాటి విషయాలు ప్రత్యక్షంగానూ, పరోక్షంగానూ ఏకరువు పెట్టారు. తను అవన్నీ విన్నాక తనకు అర్థమయింది—పిల్లవాడిని చూసినప్పుడు ఆయనకు ముఖ కవళికలు ఎందుకు మారిపోయాయో! తన కొడుక్కి అలాగ వైభవోపేతంగా వుత్సవం చెయ్యలేదని బాధగావున్నాగాని ఆ బాధను లోపలే అణుచుకుని ఆ ఇంట్లో మెలిగింది తను...అంతేనా! అంతటి సమయంలో కూడా తను ఏ మాత్రమూ ఏమరుపాటు లేకుండా నవతి పిల్లలకు కావలసినవన్నీ అనురుస్తూ ఎంతో జాగ్రత్తగా వుండి.

మొదట్లో అంత ఉత్సాహంగా లేకపోయినా తరువాత తరువాత ఆయన కూడా పిల్లాడిని చేరదీసేవారు. వాడి ముద్దులు, ముచ్చటలు వినేవారు. క్రమంగా తనకి ఆరుగురు పిల్లలు పుట్టారు. మొదటి ఇద్దరూ మగపిల్లలు, మిగిలినవాళ్ళు ఆడపిల్లలు. వాళ్ళంతా కొంతెం పెరిగి పెద్దవాళ్ళయ్యేవరకూ పరిస్థితి నూమూలుగానే వుంది. ఇదివరకటి సౌధింపులు, ఇరుగు పొరుగు ఆత్మీయత్వం మాటలు, తను నవతిపిల్లవని సరిగా పెంచటం లేదనే నిందలు...ఇవన్నీ మామూలుగానే ఉన్నాయి. అంతకుమించిన మరొక కొత్త విషయమేమీలేదుగాని, అది వాంతూ?—తనకు బాధకు?...

ఇలా ఉండగా సరకి కొడుక్కు వయస్సు బాగా వచ్చింది. వదువు పూర్తయింది. ఒక ఇంటివాడయ్యాడు. నవతి కూతురునకు అంతకు ముందే ఒక అయ్యవేలితో పెళ్ళి [illegible] తనకు ఒక్కతె [illegible] ఆ రెండు పెళ్ళిళ్ళూ ఆ యే సమయంలో ఆ పిల్ల పిల్లరికి, తండ్రికి కూడా కళ్ళు, చెమ్మగిల్లాయి. తను ఆయన ధర్మపత్నిగా వెలామణీ అవుతూ ఉన్నాగాని, అలాంటి సందర్భాలలో తనకు అక్కడ ఏ మాత్రమూ స్థానం లేదేమో నవిపించేది. మొత్తానికి శుభ కార్యాలు నవ్యంగానే అయిపోయాయి. పిల్ల అత్తవారింటికి వెళ్ళింది. కోడలు కూడా కాపురానికి వచ్చింది.

అంతటితో అనుకొని కొత్త తనమ్య ఒకటి ఉద్భవించింది. నవతి కొడుకు మామూలుగా తన అబ్బాయి వాటా వంచి పెట్టమని అడిగాడు. ఆతని నేత అడిగించాడు. ప్రతిరోజూ ఇంట్లో ఈ గొడవ ఎక్కువై తండ్రి, కొడుకు మాట మాట అనుకునేవరకు వచ్చింది. ఇక ఆయనకు నిరాశాపరితుడయి వాటా అతనికి వంచి ఇచ్చి "ఇక నా గడవ తొక్కవద్దు" అన్నాడు. "కనీసం లోకులకయినా వెరవాలి" అని తను చెప్పి చూచింది. ఆయనకి అంగీకరించలేదు. ఫలితంగా అతడు వేరే కాపురం పెట్టాడు.

దీని కంతకూ తనే కారణమని, ఆయనకు నెమ్మదిగా, నచ్చచెప్పి ఇంట్లోంచి నవతి కొడుకును సాగనంపినది తనే నని ఉన్న లేదని మరి ఏడ్చేది. ఇదంగ ఉజుకు పోకకు చెప్పుకున్నారు ఊరి అమ్మలక్కలంతా.

"ముందు వచ్చిన చెవుల కంటె వెనుకవచ్చిన కొమ్ములు వాడి అన్నట్టుంది. కాకపోతే, ఆ పిల్లలే బ్రతికి ఉంటే ఈ విధ ఈ ఇంటి గడవ తొక్కేవా? తన కాయాంతో అవిత కొడుకును ఇంట్లోంచి గెంటించి ఉండునా?...ఇలాగ నవతి కొడుక్కి అన్యాయం చేసి, ఆస్తికి అంతకూ తను ఏకచ్ఛత్రాధిపత్యం వహించాలని అనుకుంది. అనుకున్నంతా చేసింది " అని తీర్మానించారు, ఆ ఊరి మహిళలంతా.

పోనీ, వాళ్ళు అన్నందుకైనాగానితను, పిల్లలు అనుభవించేందుకు ఏదైనా కోరికంత అస్తి ఇక్కడ ఏమన్నా మిగిలి వుంటే అంత బాధపడ నక్కరలేదు. కాని అది కూడా లేదు గదా!...

[illegible] ఆయనకి వయస్సు మళ్ళింది. వంట్లో నత్తువ తగ్గింది. దానితోపాటు ఉర్జన కూడా అణగారింది. అస్తి ఉడిగే సమయానికి పిల్లలు అడుక్కున్నారు. పిల్లంతా పెరగాలి, పెద్దవాళ్ళు కావాలి...పైగా చివరి నలుగురూ ఆడపిల్లలు. పిల్లందరికీ పెళ్ళిళ్ళు చెయ్యాలి. ఆ రకమ చూడబోతే నిత్య కృత్యాలకు కరవు లేదు. ఇవివరకు సంపాదించి నిలవ చేసినది ఉంటే కాలక్షేపమవాలి. లేకపోతే లేదు. అలాగ నిలవ చేసుకున్న సొమ్ము కూడా ఏమంత ఎక్కువగా లేదు. ఆర్జన ఎక్కువగా ఉన్నంత కాలం ఇంట్లో అంతగా జనం లేకపోవటంవల్ల దానధర్మాలకు ఇచ్చు పెడుతుండే వారు. తీరా నలుగురు పిల్లలు బయలుదేరి వాళ్ళను పెంచి వరసే వచ్చే సరికి ఆర్జనా తగ్గింది. నిలవలూ ఎక్కువగా లేకుండా పోయాయి.

ఇక ముందు రోజు లెలా వెడతా యన్నది తన కొక పెద్ద సమస్యయిపోయింది. ఇన్ని తన కొడుకుకి? ఆయన ఉన్నారు గదా మామకుండుదుకు? అనుకుందా మంటే ఆ ధైర్యం కూడా కనిపించటం లేదు. కాలమాను ఆయనకి శరీర దార్ఢ్యం తగ్గుతోంది. అప్పస్సులవుతున్నారు. నాలుగు రోజులు తిని తిరిగితే మారం రోజులు మంత మెక్కుతున్నారు?—అనుకోకూడదుగాని—అలాంటి ప్రమాదమే దేనా సంభవిస్తే తనగతి ఏంకాను?...తను ఈ పిల్లలను ఎలా పెంచుతుంది?...తనకు ఈ కొడుకయినా ఉండదే! ఏ భగవంతుడు పెట్టిన పుట్టుకో! ఏ పుణ్యమో! ఏ పాపమో!...అన్నింటికీ తనకు దక్కుతున్నట్టు కొరుకుంటి?...తను ఒక్కతె అప్పుడు ఈ సంసారాన్ని తగుదునమ్మా తోడటం ఎలాగ?...ఈ విధంగా ఆలోచిస్తూంటే భవిష్యత్తు అంతా చీకటిగా కనిపించింది. ఆ క్షణం రావిన్న వర్షాన్ని, ఆయన కంటే తనకే ముందుగా తీసుకుపోమ్మని భగవంతుని ప్రార్థిస్తుంది. కాని అంతలోనే తేరుకుని తను తీసుకోవడం కాకపోతే తన పిల్లలకు ఎలాగ పెరుగుతారనే తపనం జయలుదేరుతుంది. మగవాడి చేతిలో పిల్లలు ఎంత బాగా పెరుగుతారో తనకు తెలియనిది కాదు...అయితే ఈ సమస్యలకు ఎలాగ పరిష్కరించాలో తెలియక తికమక పడుతోంది ప్రాణి.

ఎవరికైనా సంపో అయినదానంటే వారెవరూ తన మాట విని సరిగా సంపో చెప్పరు. అసలు అందరికీ తనంటే ఆ కారణంగా మరుపు పెయమే కాదు!...దానికి కారణమల్లా తను రెండవ భార్య కావటమే!...తను ఆ మొదటి భార్య పిల్లలను కడతేర్చటానికి కంకణం కట్టుకుని ఆ ఇంట్లో ప్రవేశించిందని వారి విశ్వాసం. ఏలాగయినా వారికి నష్టపెట్టడమన్నా పిగదు. ఇక అలాంటప్పుడు తనకు కొన్ని బాధలు, సమస్యలు ఉన్నాయని, నివారణోపాయం చెప్పమని ప్రాధేయపడితే మాత్రం సానుభూతితో వింటారా? తగులబెట్టి ఇస్తారా?... ఏదీ లేదు...పైగా నిజమ సానుభూతి సంపాదించటానికి తను ఆడుతున్న నాటకమంటారు... అందుచేత తను చెయ్యదగ్గదల్లా మాట్లాడకుండా అన్నింటినీ అనుభవించటమే!... అంతకంటే మార్గాంతరం లేదు...తీరిక సమయాల్లో ఒక్కసారి తలచుకుని మక సారా ఏడవాలి!—దానితో కనుసా కొంత బాధ తగ్గుతుందేమో!...దీనికి ఎవరిని ఏ మనుకున్నా ప్రయోజనం లేదు...మళ్ళీ జన్మలోనయినా ఇలా కాక మొదటి భార్యగా చేయమని వెయ్యిదేవుళ్ళకు మొక్కుకోవాలి... అనుకుంటూ కళ్ళు తుడుచుకోబోయింది కొంగుతో...అ కన్నీరు కూడా కరువయిపోయింది అనూరాధకు—అరణ్య రోదనానికి కన్నీటితో కూడా కనిపించక పోవటం.

మద్రాసు, సెప్టెంబర్ 27—"రోవర్ బాంక్" అనే నౌక సెప్టెంబరు 21 న తేదీన ఆస్ట్రేలియా నుండి విశాఖపట్నం రేవుకు చేరుకున్నది. విశాఖపట్నం రేవులో 2,500 టన్నుల గోధుమలు దించుకొని అది అక్కణ్ణుంచి కలకత్తా రేవుకు బయలుదేరుతుంది. ఈ గోధుమలు విశాఖపట్నంలో సెంట్రల్ స్టోరేజి డిపోకు చేర వేయబడతాయి.

మైకో
లైసెన్స్ బాష్
స్పార్క్ ప్లగ్గులు
ఇండియాలో
కట్టు తెలిసి